వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన టిటిడి శ్రీవారి దేవాలయం

కన్నుల పండువగా వైకుంఠ ఏకాదశి

-భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని బాలాజీ భవన్, తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేలాది మంది భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. భక్తులు తెల్లవారు ఝామునుంచి రాత్రి వరకు భక్తి శ్రద్ధలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని పరమా నందం పోందారు. టిటిడి అధికారులు, ఉద్యో గులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లును గత వారం రోజుల నుంచి పూర్తి చేశారు. ఈ మేరకు దేవాలయాన్ని పూర్తిగా పూలమాలలతో, కటౌట్లు, కర్టన్స్, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వేలాది మంది భక్తులు రావడానికి భారీ గేడ్లును ఏర్పాటు చేశారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. స్వామి వారికి తెల్లవారు

జామున తిరుప్పవై, కలశం, అభిషేకం, అలంకారం, తోమాల సేవ జరుగాయి. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పాటు దాతల ద్వారా భక్తులకు క్యూలో మంచినీరు, బాదంపాలు, అన్నప్రసాద వితరణ జరిగింది. పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. అలాగే వాలంటీర్లు, శ్రీవారి సేవకులు, ఉద్యోగులు, సిబ్బంది భక్తులకు విశేషమైన సేవలు అందించారని టిటిడి ఎఇఒ రమేష్ తెలిపారు. దేవాలయం మెయిన్ రోడ్డలో ఉన్నందున భక్తులు పోలీసులతో సహకరించి ట్రాఫీక్‌కు అంతరాయం కలగకుండా చూశారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఆనేక అధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు తిరుమల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయించబడింది. 11వ తేదీన కూడా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తా మన్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో టిటిడి డిఇఒ సత్యనారాయణ, పరిషత్ ప్రాజెక్టు మేనేజర్ విజయ లక్ష్మి, ఇన్ చార్జి హరినాథ్, టిటిడి ఉద్యో గులు శ్రీనివాస ప్రభు, నీరజ, మణికంఠ, లక్ష్మిపతి పాల్గొన్నారు.

చార్మినార్ పరిసర ప్రాంతాలలో స్వామి వారి పల్లకి ఊరేగింపు

హైదరాబాద్ వార్త

దొడ్డి దారిన దోపిడీ..!

-వస్త్రవ్యాపారంలో జీరుగా జీరో దందా
-తప్పుడు బిల్లులతో కొనుగోలు దారుల వద్ద జీఎస్టీ వసూళ్లు
-టర్నోవర్ తక్కువ చూపుతూ ప్రభుత్వ ఆదాయనికి గండి
-వ్యాపారుల దోపిడీకి కమర్షియల్ టాక్స్ అధికారుల అండదండలు

హైదరాబాద్, జనవరి 10 ,ప్రభాతవార్త: ఇటీవల కొత్త పేటకు ప్రాంతానికి చెందిన నర్సింహ్మా తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా దిల్‌షుఖ్‌నగర్‌లోని ఓషాప్‌లో రెండు షర్టులు,రెండు ప్యాంట్లు కొనుగోలు చేశారు. షాపు యజమాని రూ.1090 బిల్లు వేసి దానిపై స్టేట్,సెంట్రల్ జీఎస్టీ అంటూ 54.50 అధనంగా వసూలు చేశాడు. బిల్లు మాత్రం చేతితో రాసిచ్చాడు. అదేంటని ప్రశ్నిస్తే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ పనిచేయడం లేదని సమాదానం ఇచ్చాడు. అది నిజమని నమ్మిన నర్సింహ్మా షాపు యజమాని అడిగినంత ఇచ్చి వెనుదిరిగాడు.

అసలే పండగ సీజన్ .. కొనుగోలు దారులతో వస్త్ర దుకణాలన్నీ కిటకిటలాడుతన్నాయి. దీంతో షాపింగ్‌మాల్స్, ఇతర బట్టల దుకాణాలు రద్దీగా ఈనేపథ్యంలో కేంద్ర ప్రభత్వం అమల్లోకి తెచ్చిన వస్తుసేవల పన్ను(జీఎస్టీ) వస్త్ర వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తు ంది. జీఎస్టీ కలిసి కంప్యూటర్ బిల్లు ఇవ్వాల్సిన వ్యాపారులు తెల్లకాగితాలపై బిల్లులు వేస్తూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతూ తమ జేబులు నింపుకుంటున్నారు. వడ్డించేవాడు మనోడైతే చాలు..ఏవరుసలోఉన్నా అంతా తానై చూసుకుంటామనే కమర్షియల్ టాక్స్ అధికారులు అక్షరాల నిజం చేస్తున్నారు. నిరంతరం పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో అటువైపు కన్నెత్తికూడా చూడటం లేదు. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జీఎస్టీ అమల్లోకి వస్తే హోల్‌సేల్ వ్యాపారుల అ క్రమాలకు చెక్ పడుతుందని ప్రభుత్వం భావించింది. అక్రమాల నిరోధానికి ప్రతి దశలోనూ రిటర్న్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీంతో వ్యాపారులు జీరోదందాకు తెరతీసి అటు సర్కార్.. ఇటు వినియోగదారులను మోసం చేస్తూ వ్యాపారుల మాత్రం లాభాలు మూటగట్టుకుంటున్నారు.ఉదాహరణకు రూ.200కు మించి అమ్మిన ప్రతి వస్తువుకూ బిల్లు తప్పనిసరి ఇవ్వాలి. కానీ ఇలా ఇచ్చేందుకు వ్యాపారులు విముఖత చూపుతున్నారు. వ్యాపారులను బిల్లు అడిగితే కొనుగోలు చేసిన సరుకుకు 5నుండి 18శాతం పన్ను పడుతుందని చెబుతున్నారు. దీంతో

కొనుగోలు దారులు బిల్లు ఊసే ఎత్తడం లేదు. టీషర్టులు,ప్యాంట్‌లు నిక్కర్లు పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో కొంటే వారు జీఎస్టీని ఎమ్మార్పీలో సరిచేసి వేస్తున్నారు.అయితే చిన్నచిన్న వ్యాపారులు మాత్రం చేతితో తెల్లపేపర్‌పై బిల్లు రాసిస్తూ జీఎస్టీ పేరుతో దోపిడీ సాగిస్తున్నారు. వీరు జీఎస్టీ వసూలు చేస్తున్నా అది ప్రభుత్వానికి మాత్రం జమ చేయడం లేదు.

వ్యాపారులకు అధికారుల అండదండలు..

జీరో దందా చేసే వ్యాపారస్తులకు కమర్షియల్ టాక్స్ అధికారుల అండదండలు ఉండటంతో ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్నారు. ముఖ్యంగా నగరంలోని దిల్‌షుఖ్‌నగర్, అమీర్‌పేట్, సికి ంద్రాబాద్, చార్మినార్, మదీనా తదితర ప్రాంతాల్లో నిత్యం కోట్లల్లో వస్త్రవ్యాపారం జరుగుతున్నా.. ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో జీఎస్టీ రూపంలో పన్నులు జమ కావడంలేదు. కొంత మంది బడా వస్త్రవ్యాపారులు ప్రతి నెల 50లక్షల నుండి రూ.కోటి వరకు వ్యాపారం చేసేవారు ఉన్నారు. అయినప్పటికీ తమ వ్యాపార టర్నోవర్ ను తక్కువ చూపుతూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. నగరంలో ప్రధానంగా ఎల్బీనగర్, కొత్తపేట్, దిల్‌షుఖ్ నగర్, కాచిగూడ, చార్మినార్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో పెద్దపెద్ద వస్త్ర దుకాణాలు కొనసాగుతున్నాయి. ఆయా దుకాణాలలో నెలకు రూ.కోటివరకు వ్యాపారం జరిగే దుకాణాలు ఉన్నాయి. అయినా ప్రభుత్వానికి చెల్లించే పన్ను విషయంలో మాత్రం వారి ఆదాయాన్ని తక్కువగా చూపుతున్నారు. వీరి అక్రమాలకు కమర్షియల్ టాక్స్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో వస్త్ర వ్యాపారుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది.

కుంగిన నాలా...పడిపోయిన కాంక్రీట్ మిషన్ లారీ

గోషామహల్, జనవరి10ప్రభాతవార్త: గోషామహల్ డివిజన్ పరిధిలోని చాక్నవాడి నాళా ప్రమాదక పరిస్థితిలోకి చేరుకుంది.గత ఏడాది ఒక వైపు నాళా కూలిపోవడంతో అది పూర్తి చేసిన ఆరునెలలో అదే కొద్ది దూరంలో మరోసారి నాళా కూలి పోయింది.జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ నాళాపై శ్లాబుపై పనులు చేయిస్తుండగా గురువారం కాంక్రీట్‌మిషన్‌లో తీసుకుని శ్లాబ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు నాళా కూలి కాంక్రీట్ మిషన్ నాళాలో ఒక వైపు ఒరిగింది.ఆ సంఘటనలో ఎలాంటి ప్రాణప్రాయం సంభవించలేదు.అసలు నాళా పూర్తిగా శిథిలమైపోయింది.ఎప్పుడో నిజాంకాలంలో నిర్మించిన నాళాపై నాటి పాలకులనుంచి నేల పాలకులు మరమ్మత్తులు చేయకపోవడంతో ఏడాదిన్నలోపుమూడు వైపుల నాళా మూడవ సారి కూలి పోయింది.ఈ ప్రాంతంలో పూర్తిగా ట్రాన్స్‌పోర్ట్‌లు,ప్లైఉడ్ దుకాణాలుఉండటంతో ఈప్రాంతం నుంచి రాజస్థాన్,బిహార్, మధ్యప్రదేశ్, పంజాబ్,ఉత్తర్‌ప్రదేశ్,కర్ణాటక తదితర అంత రాష్ట్రాలకు చెందిన భారీ లారీలు రావడంతో కాలం చెల్లిన నాళా తట్టుకోలేక పోతుంది.దీంతో భారీ రాకపోకలు కొనసాగించడంతో ప్రమాదస్థితిలో చేరుకుంది.ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎందుకు నాళా నాణ్యత పరిక్షించలేకపోతున్నారు.ఒకసారి కూలి పోతే పరిశీలించవల్సిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.దీనికి పూర్తిగా ఇంజనీరింగ్ అధికారులు,జిహెచ్ఎంసి విభాగం భాద్యత ఎంతైనా ఉంది.చాక్నావాడిలోని శ్లాబ్ వేసేందుకు వచ్చిన క్రషర్ లారీ కాంక్రీట్ వేసేందుకుగాను వచ్చి నాళాలలో కూలిపోయింది.లారీడ్రైవర్‌కు ఎలాంటి ప్రాణ నష్టం తప్పింది.నాలాలో కూరుకుపోయింది.నాలా కుంగిపోవడంతో డ్రైనేజీ నీరు వరదలైపారుతుంది.దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలాను పూర్తిగా పునరుద్దరించాలని అధికారులకు అనేకసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోవడంలేదు.కేవలం ఎన్నికల సమయంలో వచ్చే నాయకులకు ఈసారి తప్పకుండా తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతామన్నారు.స్థానిక శాసన సభ్యులు,కార్పొరేటర్ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. చాక్నవాడి ప్రాంతంలో ఉన్న నాళా ఎప్పుడు,ఏసమయంలో కూలుతుంతో అర్థం కాని పరిస్థితిలో భయాందోళనలో కొట్టుమిట్టాడుతున్నట్లు వాపోయారు.

సృష్టిలో దేవుడే గొప్ప డిటెక్టివ్ : డా. మామిడి హరికృష్ణ

రవీంద్రభారతి, జనవరి 10 ప్రభాతవార్త : ప్రపంచంలో ఎక్కడో పొరల్లో దాక్కున్న సత్యాన్ని పట్టుకొని కప్పిపెట్టిన నిజాన్ని వెలికితీసి ప్రపంచానికి చూపించి నిజమైన సత్యాన్ని చెప్పడమే డిటెక్టివ్ పని, అలా చూపిస్తున్న దేవుడు ఈ సృష్టిలోనే గొప్ప డిటెక్టివ్ అని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. గొప్పరచయితగా ప్రముఖ రచయిత ఏ.వి.మోహన్రావ్ రచించిన డిటెక్టివ్ నవలలు ఎన్నో అద్భుత కథనాలను, సంఘటనలను కళ్లకుకడుతూ గగుర్గొల్పాయని, వాటిలోని చురుకుదనం, ఉద్వేగం చదవడం ఆరంభిస్తే పూర్తయ్యే వరకు వదల్లేమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, కిన్నెర ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. మామిడి హరికృష్ణ రచయిత ఏ.వి.మోహన్రావు, గౌరవ అతిథులు రాజా రామమోహన్‌రావు, సిహెచ్.శివరామప్రసాద్ (వాణిశ్రీ), హైమభార్గవి, సంధ్య, సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత ఏ.వి.మోహన్రావ్ రచించిన డిటెక్టివ్ నవలలు ఆవిష్కరించి రచయితను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం తొలికృతిని రచయిత ఏ.వి.మోహన్రావ్ కోడలు సంధ్య అందజేసి సంస్థ తరఫున ఘనంగా సన్మానించారు.

బోజగుట్ట హత్య కేసును ఛేదించిన పోలీసులు

-ఇద్దరు నిందితుల అరెస్ట్

కేసు వివరాలను వెల్లడిస్తున్న ఏసిపి మహమ్మద్ మునావర్, ఇన్ స్పెక్టర్ బైరి రాజు.

మెహిదీపట్నం, జనవరి 10, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ లోని భోజగుట్టలో ఈనెల 8న జరిగిన హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్య కేసు వివరాలను కుల్సంపుర ఏసిపి మహమ్మద్ మునావర్, ఇన్ స్పెక్టర్ బైరి రాజుతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. లేబర్ గా పనిచేసే అరుణ్ (35) అనే వ్యక్తిగత రెండు నెలల క్రితం భోజగుట్టలోని వివేకానంద నగర్ లో నివసిస్తున్నాడు. ఇదిలా ఉండగా ఈనెల 8న ఉదయం అరుణ్ హత్యకు గురికావడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు విశ్వసనీయ సమాచారంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించడంతో అరుణ్ ను హత్య చేసింది తామేనని ఒప్పుకున్నారు. మృతుడి భార్య గార్ల విశ్వనాథ అలియా సునీతతో అరుణ్ కు 2014లో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు. భార్య భర్త ఇద్దరూ సీసీ రోడ్డు నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. అయితే సునీత పెళ్లికి ముందు అనుముల భాస్కర్ 30 అనే వ్యక్తితో పెళ్లిచూపులు జరిగినప్పటికీ సునీత పుట్టింటి వారు భాస్కర్ ను కాదని అరుణ్ కు ఇచ్చి వివాహం జరిపించారు. అయితే తనతో పెళ్లిచూపులు జరిగాక తనకు సునీతను ఇచ్చి వివాహం జరపకపోవడంతో కక్ష పెంచుకున్న భాస్కర్ అవకాశం కోసం ఎదురు చూడ సాగాడు. ఈనెల 6వ తేదీన తనకు కూడా దూరపు బంధువు అయినా అరుణ్ ను తన స్నేహితుడు షేక్ ఇస్మాయిల్ తో కలిసి మద్యం తాగుదామని పిలిచి పథకం ప్రకారం అనుముల భాస్కర్, షేక్ ఇస్మాయిల్ బాగా మద్యం తాగించారు. అతడు మత్తులోకి జారుకోగానే వెంట తెచ్చుకున్న నైలాన్ తాడుతో గొంతుకు బిగించి అరుణ్ హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని ఆటో (టీజీ 13టి 0062)లో తీసుకువచ్చి వివేకానంద నగర్ లోని శివాలయం వద్ద పడేసి వెళ్లిపోయారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు విశ్వసనీయ సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుండి ఆటో, రెండు మొబైల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన నైలాన్ తాడును స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన ఇన్ స్పెక్టర్ బైరి రాజుతోపాటు ఎస్సై లు చంద్రశేఖర్, సయ్యద్ సాదుద్దీన్ లను ఏసీపీ అభినందించారు.

రెడిమిక్స్ లారీ బోల్తా ...డ్రైవర్ మృతి

గచ్చిబౌలి, జనవరి 10 ప్రభాతవార్త

అతివేగంతో కారణంగా ఓ రెడిమిక్స్ లారీ అదుపుతప్పి బోల్తా కొట్టగా, లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ తీవ్ర గాయాలతో మృతిచెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... జార్ఖండ్ రాష్ట్రం రామ్‌ఘర్ పరిధిలోని మురుబండ స్వార్థి బోరోబింగ్‌కు చెందిన కులదీప్‌కుమార్(34) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి రెడిమిక్స్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా గురువారం అర్థరాత్రి రెడిమిక్స్ లారీ (టిఎస్07 యుఎం2534)ని నడుపుకుంటూ వట్టినాగులపల్లి వైపు నుంచి గోపన్‌పల్లి వైపు వస్తున్నాడు. రెడిమిక్స్ లారీ అతివేగంగా నడపడంతో మార్గమద్యలో ఎన్‌టిఆర్ నగర్ ప్రణీత్ విల్లాస్ వద్ద గల మూలమలుపులో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో రెడిమిక్స్ లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్ కులదీప్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని లారీ క్యాబిన్ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అతివేగం కారణంగానే రెడిమిక్స్ లారీ అదుపుతప్పి పల్టీకొట్టిందని పోలీసులు తెలిపారు.

అన్ని చెరువులను సుందరీకరిస్తాం

- హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్
- కోకాపేట్ కొత్త చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం

నార్సింగి, జనవరి 10 ప్రభాతవార్త : ఎన్జీఓల సహకారంతో హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న అన్ని చెరువులను సుందరీకరించేందుకు ప్రత్యేక ప్రణాలికను రూపొందించామని కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట మండలంలోని కోకాపేట్ కొత్త చెరువు సుందరీకరణ పనులను నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి హెచ్ఎండిఏ కమీషనర్ ప్రారంభించారు. అనంతరం చెరువు నీటిలో తేలియాడే ఐలాండ్‌పై సత్యనారాయణ మొక్కలను నాటారు. ఈ మొక్కలు నీటిలో ప్రాణవాయువు(ఆక్సీజన్) శాతాన్ని పెంచుతాయని వివరించారు. అలాగే చెరువులో సరదాగా సైక్లింగ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినపాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరిధిలో మొత్తం 3200.చెరువులు ఉన్నాయని, దశల వారీగా ఈ చెరువులన్నింటికి పునరుజ్జీవం కల్పిస్తూ, సుందరీకరణ పనులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని వివరించారు. చెరువుల కట్టలపై మహిళలు, వృద్దుల కోసం వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి గదులు, చిన్నారుల కోసం క్రీడా మైదానాలు, హృదయాలను ఆకట్టుకునేలా పచ్చిక బయళ్లు, పూల చెట్లు పెంచుతామని తెలిపారు. చిన్నారులకు చెరువులంటే ఏమిటో తెలియడం లేదని, మురుగు నీటి కుంటల్లా మారిన చెరువులన్నింటిని సుందరీకరించి చెరువుల సహజత్వంను భావి పౌరులకు కళ్లకు కట్టినట్లు చూపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా చెరువుల పరివాహక ప్రాంతాల్లో వెలుస్తున్న గేటెడ్ కమ్యూనిటీలు, అపార్టుమెంట్‌లు, ఇళ్ల నుంచి వెలువడే డ్రైనేజీ నీటిని ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసిన తరువాత చెరువులలోకి మళ్లించే ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఈ విషయంపై ప్రత్యేక మానిటరింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల్లో కలిషిత నీటిని ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల ద్వారా శుభ్రం చేస్తామని, గుర్రపు డెక్క, ఇతర చెత్త అంతటిని తొలగించేందుకు సిబ్బందిని నియమిస్తామని స్పష్టం చేశారు.

కోకాపేటన కొత్త చెరువు సుందరీకరణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్. నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్‌లు.

చెరువుల ఆధునీకరణ కోసం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహకారం అందించేందుకు ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. చెరువుల చుట్టూ ప్రహారీని ఏర్పాటు చేయడం వలన కబ్జాలు ఆగిపోతాయని అభిప్రాయపడ్డారు. చెరువుల సుందరీకరణ అనంతరం స్థానిక ప్రజలను వాటి నిర్వాహణ బాధ్యతలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. నిలిచిపోయిన ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను తిరిగి ప్రారంభించాలని జలమండలి ఎండితో మాట్లాడుతానని పేర్కొన్నారు. కోకాపేట్ వాసులు పలువురు మాట్లాడుతూ కోకాపేట్ కొత్త చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి 1990లో 110.ఎకరాలని, ఆ తరువాత 97.ఎకరాలని, తాజాగా 72.ఎకరాలని 30.ఏళ్లల్లో 42. ఎకరాల స్థలంను తగ్గించి అధికారులు చూపుతున్నారని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. నార్సింగి సమీపంలో మూసీలోనే ఓ బడా సంస్థ నిర్మాణాలు చేపడుతుందని అడిగితే ఆ సంస్థ డాక్యుమెంట్లు పరిశీలించి, మూసీలో కడితే వెంటనే కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మెట్రోపాలిటన్ జాయింట్ కమీషనర్ శ్రీవత్స కోట, నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, అధికారులు అర్చన సురేష్, అక్షయ్ చౌదరి, జి.ప్రతాప్, మధులిక, కౌన్సిలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగతో కిక్కిరిసిన రైల్వే, బస్‌స్టేషన్లు

- ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడి బస్ టికెట్ ధర రూ. 4 నుంచి 6వేలు

తార్నాక, జనవరి 10 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్, సికిందరాబాద్ బస్, రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ రోజు రోజుకూ పెరుగుతోంది.నగరవాసులు పండుగకు తమ సొంత గ్రామాలకు తరలి వెళ్తుండటంతో హైదరాబాద్, జేబీఎస్ బస్టాండ్లతో పాటు కాచిగూడ, సికింద్రాబాద్, చర్లపల్లి స్టేషన్లలో రద్దీ పెరుగుతుంది. జంటనగరాల్లో అతిపెద్ద రైల్వేస్టేషన్‌గా గుర్తింపు పొందిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లో పండుగ రద్దీ నెలకొంది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని 100 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నప్పటికి రద్దీ ఏమాత్రం తగ్గడంలేదు. చాలా మంది టిక్కెట్లను వీకెండ్ కు బుక్ చేసుకోవడంతో రాబోయే కొద్ది రోజుల్లో ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా జంటనగరాల్లోని బస్ స్టేషన్లు కూడా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజిబిఎస్) కిటకిటలాడుతున్నాయి. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజిబిఎస్), జూబ్లీ బస్ స్టేషన్ (జెబిఎస్) రెండూ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఉప్పల్, ఎల్‌బినగర్ చౌరస్తాల్లో రద్దీ ఎక్కువగా కనిపిస్తోంది. మరో వైపు పండుగ సందర్భంగా వాహనాల రాకపోకలతో జాతీయ, రాష్ట్ర రహదారు రద్దీగా మారాయి. హైదరాబాద్ విజయవాడ హైవేపై శుక్రవారం నుంచి భారీగా ట్రాఫిక్ పెరిగిపోయింది. రద్దీని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నప్పటికీ కార్లు, బస్సులు, ఇతర రవాణా వాహనాలు టోల్ ప్లాజాల వద్ద బారులు తీరుతున్నాయి.

ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడి ...

సంక్రాంతి పండక్కి వెళ్లే ప్రయాణికుల నుంచి ఇదే అదనుగా బస్సు టికెట్ ధరలను భారీగా పెంచేశారు. ముఖ్యంగా ఏపీ కి వెళ్లేవారికి ట్రావెల్స్ వారు

చుక్కలు చూపిస్తున్నారు. హైదరాబాద్ నుంచి రాజమండ్రికి రూ. 4వేలు, విశాఖకు రూ. 6వేలు వసూలు చేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజల జేబుకు చిల్లులు పడుతున్నాయి. నిభందనలకు విరుద్దంగా టికెట్ ధరలను అమాంతం పెంచి సొమ్ముచేసుకుంటున్నారు. వీరిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి

-బిజెపి రాష్ట్ర ఓబిసీ ఉపాధ్యక్షుడు చీరె సత్యనారాయణ

బేగంపేట జనవరి 10,ప్రభాతవార్త

శ్రీ భూ నీలా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షుడు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) అన్నారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆయన కళాసీగూడా లక్ష్మీనారాయణ ఆలయం,ఎస్పీరోడ్డు లోని శ్రీవీరహనుమాన్ ఆలయంలో ఉన్న శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి,పాన్ బజార్‌లోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీరోడ్డు లోని శ్రీవీరహనుమాన్ ఆలయంలో శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏకాదశి ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని కోరుకున్నారు. అనంతరం చీరె కు ఆలయ అర్చకులు సీ.బద్రీనాధాచార్యులు అక్షింతలతో ఆశీర్వదించారు.ఈఓ శ్రీనివాసశర్మ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీజేపీ నాయకులు నరేందర్‌పాల్,గోపీ కిషన్ ఉపాధ్యాయ్,శ్రీనివాస్‌యాదవ్,శ్రీధర్,ఆదేశ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు..

స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న రవీందర్

జీడిమెట్ల, జనవరి 10, ప్రభాతవార్త

స్వామి వివేకనంద 163 జన్మదిన సందర్భంగా జడ్పిహెచ్ఎస్ సూరారం కాలనీ నందు శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన వాక్ర త్వక్తుత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోలా రవీందర్ విచ్చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడమైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జావిద్ మాట్లాడుతూ వివేకానందుని ప్రతి సుత్తి జీవితానికి అనుమయం చేసుకొని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు. యువతకు వివేకానందుడు స్ఫూర్తిదాయకం తెలిపారు. వివేకానందుని లాంటి యువకులు నేడు దేశానికి అవసరం వారు నడిచిన మార్గము చూపిన బాట ఈనాటి యువతకు ఆదర్శం కావాలని చెప్పారు. స్వామి చికాగోలో సర్వమత సమ్మేళన గొప్పతనాన్ని వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, పుణ్యవతి, హనుమంతరావు, చంద్రశేఖర్, వెంకట రావు, సత్యనారాయణ, రక్షణ, లావణ్య, పి నాగరాజు, మహేష్, లక్ష్మణ్, సంపూర్ణ, కరుణ, రమణి, మాధవి, ఝాన్సీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పేట్ బషీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త

సుచిత్ర నారాయణ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జె.హేమలత మాట్లాడుతూ సంక్రాంతి అనగా నూతన క్రాంతి అని, పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటామన్నారు. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడు సంక్రాంతి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఋతు సంబంధమైన పండుగ సంక్రాంతి పంటలు ఇళ్ళకు చేరే కాలము. భోగి నాడు పిల్లలకు రేగిపళ్ళూ, చెరుకు ముక్కలూ తల మీద పోసి భోగి పీడ పోగొట్టుకునే పండుగ అని అన్నారు. ఈ పండుగ నాడు గృహస్థుల పితృదేవతలు సంతృప్తి కొరకు దానధర్మాలు చెయ్యడం ప్రత్యేకత అని, ఇలాంటివి పిల్లలందరికి అర్థమయ్యేల సుచిత్ర నారాయణ బ్రాంచ్‌లో సంక్రాంతి సంబురాలను నిర్వహించామని తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబురాల్లో నారాయణ పాఠశాలం ఎ.జియమ్ పురుషోత్తమ్, కో ఆర్డినేటర్స్ కిరణ్, దీప్తి, అంబిక, డీన్ సాయి ప్రకాష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రతిభ, యశోదా, ఏ.. చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు

హైడ్రా కమిషనర్‌ను కలిసిన సిపిఐ నాయకులు

జగద్గిరిగుట్ట, జనవరి 10, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ మండల జగద్గిరిగుట్ట, గాజులరామారం డివిజన్ల లో విస్తరించి ఉన్న పరికి చెరువును కాపాడాలని సిపిఐ నాయకులు హైడ్రా కమీషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం పరికి చెరువు 45 ఎకరాలుగా ఉందని కాని నేడు కనీసం 15 ఎకరాలు కూడా లేదని ఇప్పటికైనా హైడ్రా స్పందించి పరికి చెరువును పుడ్చి నిర్మాణాలు చేస్తున్న మన్సూబ్ కన్ స్ట్రక్షన్స్ నిర్మాణాలను ఆపివెయ్యాలని కోరారు. అదే విధంగా రాజీవగృహ కల్ప, భూదేవి హిల్స్ పేరుతో చెరువును పూడ్చివేసి లక్షలకు అమ్ముకుంటున్నారని, చెరువు కబ్జాకు గురైందని ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకొంటే కనీసం 15 ఎకరాల విస్తీర్ణంను కాపాడుకోగల్గుతామని తెలిపారు. పరికి చెరువు లేకపోతే భవిష్యత్తులో స్థానిక ప్రజలు నీటితో ఇబ్బంది పడాల్సి వస్తుందని, హైడ్రా కమీషనర్ స్పందించి వెంటనే పరికి చెరువును సర్వే చెయ్యించి హద్దులు గుర్తించి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ప్రజానాట్య మండలి అధ్యక్షుడు ప్రవీణ్, సిపిఐ నాయకులు మహేందర్, ప్రభాకర్, సోమన్న పాల్గొన్నారు.



ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ దేవాలయంలో శ్రీ భూ నీలా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న తలసాని

లక్ష్మీనారాయణ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మర్రి దంపతులు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నామాలగుండు లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

అంబర్‌పేట చేనెంబర్ చౌరస్తాలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శనం చేసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పద్మ దంపతులు

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముఖ ద్వారం వద్ద క్యూలైన్‌లను పరిశీలిస్తున్న ఈవో అన్నపూర్ణ, ఏసీపీ రమేశ్‌కుమార్

జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి ఆలయంలో ఏకాదశి రంగనాథ స్వామి దేవాలయంలో నెలకొన్న రంగనాథ స్వామి

స్వామివారిని దర్శించుకుంటున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న జంపన ప్రతాప్

వివేకానంద్‌నగర్‌లోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్.

పూజలు నిర్వహిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ తదితరులు



,శ్రీలక్ష్మీనారాయణ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు.



నార్సింగిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు చేస్తున్న కౌన్సిలర్ లక్ష్మీ ప్రపళిక కిరణ్

మోండామార్కెట్ డివిజన్ పరిధిలో స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్ కొంతం దీపిక

నగరంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఇన్స్‌పెక్టర్ రామయ్య

బేగంపేట జనవరి 10,ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని బేగంపేట పోలీసు ఇన్స్ పెక్టర్ చిర్ర రామయ్య అన్నారు.శుక్రవారం బేగంపేట పాటిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో సైబర్‌నేరాలు, ఫోక్సో చట్టం,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఇన్స్ పెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ రామయ్య మాట్లాడుతూ విధ్యార్థులు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అదే విధంగా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను విధ్యార్థులకు వివరించారు.ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.చిన్నతనం నుంచే విధ్యపై ఎక్కువ మక్కువ చూపుతూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని,ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా విధ్యార్థులు అడుగులు వేయాలన్నారు.వారికి నచ్చిన రంగాల్లో మరింత శ్రద్ధ కనబరిస్తే రాణిస్తారని సూచించారు.నేటి సమాజంలో గంజాయి వాడకం,దాని వల్ల వచ్చే అనర్థాలను ఆయన విధ్యార్థులకు వివరించారు.అలాగే ఫోక్సో చట్టం,పై అవగాహన కల్పించారు.తమకు నచ్చిన రంగాల్లో రాణించేందుకు విధ్యార్థులు చిన్న నాటి నుంచే అ వైపు అడుగులు వేసి వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు,విద్యను అభ్యసించిన పాఠశాలలకు మంచి

విధ్యార్థులకు సైబర్‌నేరాల,డ్రగ్స్ వినియోగం,ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఇన్స్ పెక్టర్ చిర్రరామయ్య.

పేరు తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని,గంజాయి వాడకం అనర్థాలపై అవగాహన కల్గి ఉండాలన్నారు.చిన్న నాటి నుంచే నేటి తరం విధ్యార్థులు మొబైల్ వాడుతున్నారని,దాని వల్ల వారు చెడువైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని,సెల్ వాడకాన్ని తగ్గించాలని,విద్యపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు.ఈ అవగాహనా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఉపాధ్యాయులు,250మంది విధ్యార్థులు పాల్గొన్నారు.

శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో ఘనంగా ముగిసిన 26 వ సమన్వయ్

పేట్ బషీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త

శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో రెండు రోజుల పాటు జరిగిన 26 వ సమన్వయ వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్‌లో 1500 మంది విద్యార్థులు పలు రాష్ట్రాల కళాశాలల నుండి పలు సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రిలియన్స్ జియో తెలంగాణ స్టేట్ హెచ్ఆర్ హెడ్ పార్థ సారథి మోహపత్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ కేవలం ప్రతిభ, సృజనాత్మకత సహకారానికి సంబంధించిన వేడుక కాదు, ఇది ఆలోచనలు కలిసే, నైపుణ్యాలను మెరుగుపరిచే భవిష్యత్ నాయకులు ఉద్భవించే వేదిక అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక్క ఫార్మల్ ఈవెంట్ అండ్ ఒక్క ఇన్ఫార్మల్ ఈవెంట్ లో పాల్గొంటారు. ఈ ఈవెంట్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 12 వేలు రెండవ స్థానంలో నిలిచిన వారికి 6000 వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శ్రేష్ఠా ది యంగ్ మేనేజర్ ఈవెంట్లో గెలుపొందిన రజిత, ఐసీబీఎం కళాశాలకు చెందిన విద్యార్థికి యాభై వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని

శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో

అందజేశారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన ఐసీబీఎం కళాశాల సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని బహుకరించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థులకు ప్రశంసా పాత్రలను అందచేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కస్టమర్ సర్వీస్ డెలవరీ హెడ్ రిలియన్స్ జియో శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా. ఎస్. వీ రమణా రావు, సమన్వయ్ కోఆర్డినేటర్లు డా. గ్రేస్ మణి, డా.బాలాంజీ రెడ్డి, డా.పుష్ప, సమర్పితరాయ్, బిపల్ కుమార్,విద్యార్థులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుడి బాధ్యత చాలా ఉత్కృష్టమైనది : కృష్ణమోహన్‌రావు

రవీంద్రభారతి, జనవరి 10 ప్రభాతవార్త :

నేటిసమాజంలో వైద్యుడి బాధ్యత చాలా ఉత్కృష్టమనదని, చికిత్సచేసే వైద్యుడు నిబద్ధతతో వైద్యమందిస్తే రోగికి అతనికి అనుబంధం, నమ్మకం పెరుగుతుందని, అనారోగ్యం మెరుగవుతుందని వైద్యులు ఆకోవలో పయనించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ పూర్వాధ్యక్షుడు, సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. రోగికి గుండెని బ్బరం, మానసిక ధైర్యం కలిగిస్తే త్వరగా కోలుకుంటాడని అభిప్రాయపడ్డారు. అలాంటి వైద్యులను వైద్యశ్రీ పురస్కారాలతో సత్కరించి గుర్తించడం గొప్పసంప్రదాయమని నిర్వాహకులను కొనియాడారు. వైద్యమనేది అతిపవిత్రమైన వృత్తని, భగవంతుడు తర్వాత వైద్యుడే దైవమని, వైద్యవృత్తి సామాజికసేవేనని టి.చిరంజీవులు అన్నారు. ప్రముఖ సామాజిక సేవాసంస్థ మథర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు

వైద్యశ్రీ అవార్డుగ్రహీతలతో వకుళాభరణంకృష్ణమోహన్‌రావు, చిరంజీవులు, మల్లికార్జునరావు, రాఘవ, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

ఎ.మల్లికార్జునరావు నేతృత్వంలో, కార్యనిర్వాహక కార్యదర్శులు రాఘవ, సాయినాథ్, సాయికుమార్‌ల నిర్వహణలో సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, విశిష్ట అతిథులు మాజీ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు, డి.ఎల్.పాండు తదితర ప్రముఖులతో కలిసి వైద్యవృత్తిలోని వివిధశాఖలో నిష్ణాతులైన ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రఖ్యాత డాక్టర్లు 28 మందిని ఘనంగా సత్కరించి వైద్యశ్రీ అవార్డులను ప్రదానంచేసి వారి సేవలను కొనియాడారు.

పామాయిల్, వంట నూనెలపై వినియోగదారుల్లో అపోహలను తొలగించాలి

- ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డా.శషికరణ్

తార్నాక, జనవరి 10 ప్రభాతవార్త : పామాయిల్, వంట నూనెలపై వినియోగదారుల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డా.శషికరణ్ పేర్కొన్నారు. యాన్వల్ కన్వెషన్ ఆఫ్ ఆయిల్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఒటాయ్) ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాకలోని సిఎస్ఐఆర్ ఐఐసిటి ఆడిటోరియంలో ఒటాయ్ 79వ వార్షిక సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ఆయిల్ ఫామ్ రిసెంట్ ట్రెండ్స్ ఇన్

వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డా.శషికరణ్ ఇతర ప్రముఖులు

ప్రొడక్షన్ ప్రాసెసింగ్ అండ్ అప్లికేషన్స్ ఇన్ ఫుడ్ అండ్ నాన్ ఫుడ్ సెక్టార్ అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డా. బి. శషికిరణ్ హాజరై మాట్లాడుతూ పామాయిల్, వంట నూనెలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం శాస్త్రవేత్తలపై ఉందన్నారు. పామాయిల్ ఆరోగ్యానికి మంచిది కాదని అనేక మాధ్యమాల ద్వారా ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారని ఈ విషయంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలనీ పేర్కొన్నారు. ఈ సెమినార్‌లో పామాయిల్లో ఉన్న పోషక విలువలను తెలియజేస్తూ పోస్టర్ ప్రజెంటేషన్ ను ఏర్పాటు చేశారు. అనంతరం పలువురికి మెరిట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిపిఏ జాతీయ ఉపాధ్యక్షులు డా. భావనా షాహ్, సెమినార్ కన్వీనర్ డా. సంజిత్ కాంజిలాల్, డా. షేక్ యాస్మిన్ బాష, హెచ్ఎస్.శర్మ, డా. బాల ప్రభావతి దేవి, డా.కె శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రకర్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన చేస్తున్న టిపిఎఫ్ కార్యకర్తలు

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: ఫ్రీలాన్స జర్నలిస్ట్ ముఖేశ్ చంద్రకర్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) హైదరాబాద్ జిల్లా కార్యకర్తలు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రంట్ కన్వీనర్ కడమంచి రాంబాబు మాట్లాడుతూ చంద్రకర్ హత్య దోపిడీ దారుల పనేనని ఈ హత్యకు కారకులైన వారిపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను, ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులను బయటపెడుతున్నందుకే గుత్తెదారులు దారుణంగా హత్యచేశారని ఆయన ఆరోపించారు. ఈ హత్యను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి,అనిల్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

యూసుఫ్‌గూడ, జనవరి 10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై దిగజారుడు మాటలు మాట్లాడుతూ అహంగారంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బోరబండ బస్టాండు వద్ద మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్గం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉప మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి బాబా ఫసియుద్దీన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ ట్విట్టర్ టిల్లు కేటీఆర్ కబద్దార్ ఏసీపీ అధికారులు విచారిస్తుంటే తట్టుకోలేక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అహంకరబద్ధంగా లొట్టపీసు కేసు..సీఎం లుచ్చా అని సంభోదించటం బాధాకరమన్నారు. ఏసీబీ, ఈడీ అధికారులు నువ్వు చేసిన అక్రమాలను వదిలేదే ఉండదని అన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడకుంటే కాంగ్రెస్ సైన్యం వదిలిపెట్టరని కేటీఆర్ డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు, దళిత సంఘాలు నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలని హైడ్రాకు మదర్‌సేవాసమితి వినతి

శేరిలింగంపల్లి, జనవరి 10ప్రభాతవార్త

జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మానాలు, టౌన్‌ప్లానింగ్ అధికారుల అవినీతిపై హైడ్రా అధికారులు దృష్టిసారించాలని మదర్ సేవా సమితి అధ్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.చందానగర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలోని పలు కాలనీల్లో చెరువులు ఎఫ్‌టీఎల్,బఫర్‌జోన్‌లలో,నాలాలు ప్రభుత్వ స్థలాలలో నిరాటకంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. దీప్తిశ్రీనగర్,మదీనాగూడ, మియాపూర్, హఫీజ్‌పేట్, మాతృశ్రీనగర్,గోకుల్‌ప్లాట్ స్అయ్యప్పసొసైటీ,గురుకుల ట్రస్టుభూములయందు,ఖానామెట్,మాదాపూర్ ఏరియాలలో అధికశాతం పరిమితికి మించి అక్రమ నిర్మానాలు జరుగుతున్నాయన్నారు. చెరువులు, కుంటలు, నాలాలు ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా పట్టణ ప్రణాళికావిభాగంలో చైన్‌మెన్‌లు,అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని, దీంతో కబ్జాదారులు,చైన్‌మెన్‌లు కోట్లాదిరూపాయలు సంపాదించుకుంటున్నారని కొండల్‌రెడ్డి ఆరోపించారు. లక్షల రూపాయలు వివిధ అధికారులకు లంచాలను ఇస్తూ కబ్జాదారులు తమ కార్యకలపాలను కొనసాగిస్తున్నారని, అవినీతికి పాల్పడిన అధికారులు ఈ మద్యనే నీటిపారుదల శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ,హెచ్‌యండీఏ డిపార్ట్‌మెంట్‌ల యందు ఏసీబీ దాడులలో కోట్లాది రూపాయలతో పట్టుబడిన సంఘటనలను కూడా చూస్తున్నామన్నారు. గతంలో కూడా అక్రమ నిర్మాణాలపై పలుమార్లు పిర్యాదు చేసిన ఇంత వరకు అధికారులు అక్రమనిర్మాణాలపై ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వీటిన్నంటిపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములు, చెరువులను పరిరక్షించాలని కొండల్‌రెడ్డి కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధే ప్రధాన అజెండాగా ప్రజాపాలన : జగదీశ్వర్‌గౌడ్

మాదాపూర్ డివిజన్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గాంధీ, జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త

గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధే ప్రధా అజెండాగా కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ప్రతి డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిదులను మంజూరు చేయించి ప్రగతిపథంలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిందేందుకు కృషిచేస్తామని ఆయన అన్నారు. మాదాపూర్ డివిజన్‌లోని సాయినగ్ తాండాలో 30లక్షలు, గోకుల్ ప్లాట్స్‌లో 1కోటీ 86లక్షలు, ఇజ్జత్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో 25లక్షలు, కాకతీయ హిల్స్‌లో 16.20లక్షలు,నవ భారత్ నగర్‌లో 50లక్షలు, మియాపూర్ మెట్రోస్టేషన్,కల్వరీ చర్చ్ రోడ్డు 33లక్షలు, ఆదిత్యనగర్ లో 18లక్షలు, యశోద హస్పిటల్ వద్ద 46లక్షలతో చేపట్టబోయే సీసీరోడ్డు, బాక్స్‌డ్రైన్ అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో అన్ని డివిజన్లను శరవేగంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తున్నామన్నారు. మహానగరంగా హైదరాబాద్ ఎంతో విస్తరిస్తుందని, అందులోభాగంగానే కాంగ్రెస్‌పార్టీ పాలనలో శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి నిదులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మునిసిఫల్ శాఖామం త్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మనసంస్కృతిని బోధించే పాఠశాల

సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాలి

సంక్రాంతి సంబరాల సందర్భంగా వివిధ వేషధారణలలో ఇంగ్లీష్ యూనియన్ విద్యార్థులు

ముషీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్, ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషాలతో, ఆట పాటలతో సందడి చేశారు. బాలురతో రంగోళీ పోటీలు నిర్వహించి, రంగోళీలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులతో, పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.స్వర్ణలత, ఇతర ఉపాధ్యాయులతో కలసి పతంగులు ఎగురవేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే గుర్తు వచ్చేది పతంగులేనని, అటువంటి పతంగులకు చైనా మాంజా వాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ దేశీయ దారంతో మాత్రమే పతంగులు ఎగురవేసి, సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్న, నర్మద, జషింత, స్వప్న, మాధవి, భాస్కర్, విజయ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వారిని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్

వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎంపి

అల్వాల్, జనవరి 10 ప్రభాతవార్త:
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవుని అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం నుంచి ఆలయం లోపలికి వెళ్ళిన ఎంపి స్వామి దర్శించుకున్న తరువాత ఆలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ప్రజలు సుఖ సంతోషాలుతో ఉండాలన్నదే తన విధానమని ఇదే స్వామి వారిని కోరుకున్నానని ఆయన తెలిపారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి దర్శనం చేసుకున్నారు.

అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

అన్నదానం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, చిత్రంలో ఎమ్మెల్సీ వుగ్గారపు దయానంద్, బద్దం మోహన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం నగరంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. చార్మినార్ కేక్‌కటింగ్, అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ పాల్గొన్నారు. సికింద్రాబాద్ బన్సులాల్‌పేట్‌లోని అనాథ ఆశ్రయంలో అన్నదానం కార్యక్రమం, గాంధీ హాస్పిటల్ వద్ద కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ట్రస్ట్ చైర్మన్ బద్దం మోహన్‌రెడ్డి, పాశం అనిల్ యాదవ్, జగదీష్, లక్ష్మీకాంత్ రెడ్డి, బాబురావు, బాబ్జి సురేష్ యాదవ్, రమేష్ యాదవ్, వినయ్ బిపిన్, శెట్టి నర్సింగ్, శివ, చిన్న యాదవ్, సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి ముదిరాజ్‌లను బిసి ఎ జాబితాలో చేర్చాలి

మహిళా నేతలకు నియామక పత్రాలను అందజేస్తున్న పుట్టి యాదగిరి ముదిరాజ్

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: అన్ని రంగాలలో వెనుకబడ్డ ముదిరాజ్ కులస్తులను ప్రభుత్వం తక్షణమే బిసి డి జాబితా నుంచి బిసి ఎ జాబితాలో చేర్చుతూ ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకురావాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ కోరారు. బిసి ఎ జాబితాలో చేర్చాలని గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, కనీసం సిఎం రేవంత్‌రెడ్డి అయినా అర్డినెన్స్ ద్వారా ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం కార్యాలయంలో సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా రమా ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలిగా చిలుమల సుప్రీయ, ప్రచార కార్యదర్శి గొడుగు లక్ష్మిని నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్‌ముదిరాజ్, నరసింహముదిరాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ముషీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: పేదింటి ఆడపిల్లల పెళ్లికి ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్థానిక కార్పొరేటర్‌లు రచనశ్రీ, సుప్రియానవీన్‌గౌడ్‌లతో కలసి అందించారు. శుక్రవారం ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 120 షాదీముబారక్ చెక్కులను, 77 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మార్వో రాణా ప్రతాప్‌సింగ్, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ్, అధికారి చందన, స్థానిక బీఆర్ఎస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళాభ్యుదయమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ ముందుకు సాగుతోంది

సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా పుస్తకాల కవితకు నియామక పత్రాలను అందిస్తున్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో మహిళాభ్యుదయమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళా నాయకులు, కార్యకర్తలపై ఉందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా పుస్తకాల కవితను మరోసారి నియమితస్తూ నియామకపత్రాలను అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సునీతారావు మాట్లాడుతూ మహిళ కాంగ్రెస్ రాష్ట్రంలో మహిళ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ చేస్తున్న నియంతృత్వ పాలనపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మిగతా పెండింగ్ జిల్లాల అధ్యక్షుల నియామకం త్వరలో చేపడుతామని సునీత రావ్ వివరించారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో 17 జిల్లాల ప్రెసిడెంట్ కు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల నియామక పత్రాలను సునీత రావ్ అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబా ఆదేశాల మేరకు ఏఐసీసీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. నాలుగు సంవత్సరాల నుంచి టీపీసీసీ మహిళ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేసిందని అన్నారు. టీపీసీసీ మహిళ కాంగ్రెస్ గతంలో ఆన్లైన్ సభ్యత్వాలు చేసి ఎక్కువ సభ్యత్వం చేసిన వారికి ఏఐసీసీ మహిళ కాంగ్రెస్ చేసిన సూచనల మేరకు పదవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. 500 సభ్యత్వాలు చేసిన వారికి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అన్నారు.

సుబ్రమణ్యం కార్మిక లోకానికి క్షమాపణ చెప్పాలి

-ఎఐటియుసి నేత వి.ఎస్.బోస్ డిమాండ్

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.సుబ్రమణ్యం దోచుకున్నది చాలని, మీ సంపదను దేశానికి అప్పజెప్పాలని ఎఐటియుసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.బోస్ చెప్పారు. అసంబద్ధమైన, అనుచితమైన వ్యాఖ్యలు 'భార్యలను చూసుకుంటూ కుర్చోవడం సరిపెట్టి కంపెనీల్లోకి వచ్చి పనిచేయమని' చెప్పడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆయన తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఎఐటియుసి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కూడా పని గంటలు పెంచాలని చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దూమారం రేగిన సంగతి మర్చికపోకముందే సుబ్రమణ్యం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఉన్న చట్టాలకు వ్యతిరేకంగా కార్మికుల పనిగంటలు పెంచాలని చెప్పడం పెద్ద తప్పయితే భార్యలను చూస్తూ కుర్చోవడం చాలని చెప్పడం మరో సాంఘిక నేరంగా పరిగణించాలని ఆయన చెప్పారు. సుబ్రమణ్యం లాంటి వారు పుట్టకముందే ప్రపంచ వ్యాపిత కార్మిక వర్గం పోరాటాలు, త్యాగాల ద్వారా 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటలు కుటుంబ వ్యవహారాలపై వెచ్చించాలనే సూత్రీకరణపై 8 గంటల పని దినం నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు. తక్షణమే సుబ్రమణ్యం కార్మిక వర్గానికి క్షమాపణ చెప్పాలని, కే ంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మిక వర్గం నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనవలిసి వస్తుందని వి.ఎస్.బోస్ హెచ్చరించారు.

జలమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

భక్తులకు మంచినీటి ప్యాకెట్లు అందచేస్తున్న జలమండలి అధికారులు

అప్జల్‌గంజ్, జనవరి 10ప్రభాతవార్త: ముక్కోటి ఏకాదశిన్ని పురస్కరించుకుని జియాగూడ రంగనాథ స్వామి టెంపుల్‌లో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జలమండలి ఆధ్వర్యంలో ప్రత్యేకవేధిక ఏర్పాటు చేశారు. జలమండలి మేనేజర్లు రమేష్, గురునాథ్‌లు తమ సిబ్బంది చేత భక్తులకు మంచినీటి ప్యాకెట్లను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా జలమండలి ఆధ్వర్యంలో సుమారు 50వేల మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచి భక్తులకు అందచేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని మరింత పటిష్టం చేస్తాం

విలేకరులతో మాట్లాడుతున్న గాజుల సౌందర్య

అడ్డగుట్ట, జనవరి10 ప్రభాతవార్తః అడ్డగుట్ట డివిజన్లో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తెలిపారు. వెంకటనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ తనకు కప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా బిజెపిని పటిష్టం చేస్తామన్నారు. అడ్డగుట్టలో కాషాయం జెండా ఎగరవేస్తామన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన కేంద్రమంత్రి, కిషన్ రెడ్డికి, అధ్యక్షులు శ్యాం సుందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులు జి. గెల్లు ఉదయ్ యాదవ్, శివాజీ, వీరేశం, వీరేశం, బాబు, చిరంజీవి, శ్రావణ్, విజయ్, దుర్గాబాయి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పునరుద్ధరించిన ట్యాక్స్ విభాగం ప్రారంభం

కంటోన్మెంట్, జనవరి10 ప్రభాతవార్తః కంటోన్మెంట్‌లో పునరుద్ధరించబడ్డ ట్యాక్స్ విభాగాన్ని కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ పల్లవీ విజయ్‌వన్నీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఈఓ బలరామ్‌నాయక్, ఇతర అధికారులు వెంకటరమణరావు, దేవేందర్, ఉమాశంకర్, రాజ్‌కుమార్, మహేందర్, హరిప్రసాద్‌గుప్త, తేజముల్ అక్బర్, జైశివరావు పాల్గొన్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాని యువకుడు..

బేగంపేట జనవరి 10,ప్రభాతవార్త : ఇప్పుడే వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు తిరిగి ఇంటికి చేరకపోవడంతో ఆందోళన చెందిన అతని తల్లి బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఆమె ఫిర్యాదు మేరకు బేగంపేట పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట రసూల్‌పురా కృష్ణనగర్ కట్ట కు చెందిన బెహరా సాయికిరణ్(29) ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 9వ తేదీన ఉదయం గం 11.15నిలకు ఇంటి నుంచి ఇప్పుడే వస్తానంటూ బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదు. అతని ఫోన్ కూడా స్విఛాఫ్ వస్తుంది. దీంతో ఆందోళనకు గురైన యువకుడి తల్లి బెహరా కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్.జయచందర్ తెలియజేసారు. యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో బ్లూకలర్ ప్యాంటు, తెల్ల చొక్కా వేసుకుని ఉన్నాడని, తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలు మాట్లాడగలడన్నారు. ఎత్తు 5,4ఉంటాడన్నారు. యువకుని ఆచూకి తెల్సిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్ లో గానీ డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్సై జయచందర్ తెలియజేసారు.

విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

-పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీ కృష్ణ

విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందిస్తున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీ కృష్ణ

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: చిన్నతనం నుండే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్దపల్లి లోకసభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ అన్నారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలో శుక్రవారం స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్ ఎంతో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా గడ్డం వంశీ కృష్ణ పాల్గొని ప్రారంభించి ప్రసంగించారు. బాల్యంలో ఆటలు అనేవి చాల ముఖ్యమని చదువులోనే కాకుండా ఆటలా పోటీలలో అందరూ పాల్గొనాలని, చాలా మంది మంది విద్యార్థులు ప్రైజస్ గెలుచుకోవడం ఆనందంగా వుందన్నారు. కళాశాల యాజమాన్యం తరపున సహాయ సహకారాలు ఉండడంతో ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. వివిధ క్రీడాంశాలలో పాల్గొని నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు బోధన బోధ నేతర సిబ్బందితోపాటు డైరెక్టర్ గారు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. కేవలం చదువుతో కాకుండా విద్యార్థులు శారీరిక ధృత్వానికి క్రమశిక్షణకు పట్టుదలకు పోటీ తత్వానికి క్రీడలు సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని యాజమాన్యం వారు అందించే సౌకర్యాలను విద్యార్థులు సిబ్బంది సక్రమంగా వినియోగించుకొని కళాశాలకు పేరును తేవాలన్నారు.

విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి

స్పోర్స్ వేడుకలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల సెమినార్ హాల్లో శుక్రవారం పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దీక్ష పట్టుదలతో అనుకున్నది సాధించగలరన్న నమ్మకం ఆత్మీయ విశ్వాసం దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమ కళాశాల డైరెక్టర్ వై విష్ణుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలతో కళాశాలలో నూతనంగా పీజీ కోర్సుల్లో చేరిన అభ్యర్థులు విజయాలు సాధించాలన్నారు. విద్యార్థులకు ఫెషర్స్ డే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాక ఆశయాలు ఆలోచనలు, విద్యార్థులతో పంచుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మట్టా శేఖర్, వైస్ ప్రిన్సిపాల్స్ కుమార స్వామి, డా. బి శ్రీధర్, బీవీడ్బీ వేమన రెడ్డి, అశోక్ గౌడ్, డా. వెంకటేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కల్చరల్ ప్రోగ్రామ్ లో భాగంగా ఆటపాటలతో విద్యార్థులు సందడిగా ఉత్సహంగా చేసి జాతీయ గీతంతో ముంగించారు.

గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మంది అరెస్టు

హయత్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: ఒడిస్సా నుంచి నగరానికి గంజాయిని రవాణా చేస్తూ విక్రయాలు కొనసాగిస్తున్న ముఠా సభ్యులను ఎస్ఓటీ ఎల్.బి.నగర్, హయత్‌నగర్ పోలీసులు శుక్రవారం అరెస్టుచేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్ నగర్‌కు చెందిన నాయిని శ్యామ్ పాలవ్యాపారి. అతను గంజాయికి బానిసయ్యాడు. విలాసవంతమైన జీవనానికి అలవాటు పడిన అతను సులువుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి రవాణాను ఎంచుకున్నాడు. ఈక్రమంలో జులై 2023లో గంజాయి రవాణాకు సంబంధించి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అతనిపై కేసునమోదై అరెస్టు అయ్యాడు. జైలు నుంచి బెయిల్‌పై వచ్చాక చిన్ననాటి స్నేహితుడు కందుకూరి చందు, ఆరుట్లకు చెందిన బూర రాజేశ్‌కుమార్‌తో కలిసి మళ్లీ గంజాయి విక్రయించడానికి నిర్ణయించుకున్నారు. నాలుగు నెలల క్రితం వారు ముగ్గురు కలిసి ఒడిస్సా, మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన గంజాయి సప్లయిర్ అర్జున్‌తో మాట్లాడి కిలోకు 3000 చెల్లించి తెచ్చి 100 గ్రాములుగా ప్యాక్‌చేసి ఒక్కో ప్యాకెట్‌ను 2వేలకు విక్రయించడం ప్రారంభించారు. గతేడాది డిసెంబరు 31న ముగ్గురు కలిసి కుర్కనూర్ వెళ్లి 7 కిలోల గంజాయిని తీసుకువచ్చి శ్యామ్ ఇంట్లో ఉంచారు. ఈనెల 9న వారు హయత్‌నగర్‌లోని జీస్కూల్ సమీపంలో చిత్రం ఉదయ్‌కుమార్, దాసరమోని రాఘవేందర్, జాగువరుణ్ కుమార్, గుడిమల్ల మహేష్, మర్రి అఖిల్‌రాజ్‌లకు విక్రయి స్తుండగా.. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్టుచేశారు. వారి నుంచి 4.5 కిలోల గంజాయి, యమహా బైకు, రెండు హోండా యాక్టివాలు, ఆరు మోబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అర్జున్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

హయత్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: భర్తతో గొడవపడి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... మన్సూరాబాద్ డివిజన్ ప్రగతినగర్‌కు చెందిన కాళ్ల రామకృష్ణ మేస్త్రీపని చేస్తుంటాడు. అతని భార్య సౌజన్య(30)గృహిణి. వారిది ప్రేమవివాహం. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సౌజన్య మానసిక పరిస్థితి బాగోలేక తరుచూ భర్తతో గొడవపడుతుంది. ఈక్రమంలో ఈనెల 10న భర్త పనికి, పిల్లలు స్కూల్‌కి వెళ్లిన తరువాత ఆమె ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్‌పోస్టులను భర్తీ చేయాలి

-ప్రభుత్వానికి విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

డైరీని ఆవిష్కరిస్తున్న ఫైనాన్స్‌డైరెక్టర్లు అనురాధ, తిరుపతిరెడ్డి, సుధామాధురి, అంజయ్య, అశోక్ తదితరులు

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:
2018 నుండి నేటి వరకు భర్తీ కానీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో దాదాపు 200 జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 దైనందిని ఆవిష్కరణ మింట్ కాంపౌండ్ లోని విద్యుత్ ప్రభాభవన్ లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. అశోక్, ప్రధాన కార్యదర్శి పి. అంజయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిజెన్‌కో ఫైనాన్స్ డైరెక్టర్ ఈ. అనురాధ, టిజిఎన్‌పిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ వి. తిరుపతి రెడ్డి, టిజిఎస్‌పిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్, హెచ్ఆర్ కే. సుధా మాధురి గారు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న పదోన్నతులు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క సూచనలతో పదోన్నతులు లభించాయని వారికి విద్యుత్ అకౌంట్స్ అధికారుల తరపున ధన్యవాదాలు తెతుపుతున్నామన్నారు. ఈ పదోన్నతులు కల్పించడంలో ప్రత్యేక చొరవ చూపిన టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి అలీ, ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్‌కోజెఎండి శ్రీనివాస్ రావులకు పదోన్నతి పొందిన ఉద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2018 నుండి నేటి వరకు భర్తీ కానీ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో దాదాపు 200 జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలని గత 6 సంవత్సరాలుగా ఆశగా ఎదురుచూస్తున్న రాష్ట్ర బీకాం గ్రాడ్యుయేట్ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని విన్నవించారు. 2004 నాటికి విధుల్లో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీపిఎఫ్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రాష్ట్ర విద్యుత్ అకౌంట్స్ అధికారులను ఉద్దేశిస్తూ ఆయన, రాష్ట్ర అభివృద్ధి సూచిక అయిన విద్యుత్ సంస్థల్లో పని చేయడం ఒక గౌరవంగా భావిస్తూ ప్రభుత్వ విధానాలకు అనుగూనంగ ప్రజల అవసరాల కోసం చిత్తశుద్ధితో పని చేసి సంస్థ అభివృద్ధికి కంకణ బద్దులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాసర్ షరీఫ్, జాయింట్ సెక్రటరీ పరమేష్, ఫైనాన్స్ సెక్రటరీ అనిల్, ఉమెన్ సెక్రటరీ అనురాధ, వేణుబాబు, వెంకటేశ్వర్లు, అశోక్, స్వామి, లక్ష్మీణ్, శ్యామల్‌రావు, సత్యనారాయణ ప్రసాద్, సుదర్శన్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, ఎం.వి.రమణ

కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, యం.వి.రమణ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, యం.వి.రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవవారం బాగ్‌లింగంపల్లిలోని సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క

ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం

మల్కాజిగిరి జనవరి10,ప్రభాతవార్త : ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవం, విష్ణు సహస్రనామ పారాయణం.. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు .కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

నూతన సంవత్సరం డైరీని ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల , చిత్రంలో అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్యం అబ్రహం తదితరులు

మలక్ పేట ,జనవరి 10, ప్రభాతవార్త : ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ 2025ని ఎమ్మెల్యే అహ్మద్ బాలల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, సోదర భావంతో కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని పేర్కొన్నారు. మలక్ పేట నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్యం అబ్రహం మాట్లాడుతూ ప్రజలు సత్య మార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతు, శ్రీధర్ రాజ్, నవీన్, ముఖేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యలు పరిష్కరించాలి : పవన్

భాస్కర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జనవరి 10 ప్రభాతవార్త: డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు సహకారం అందించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ భాస్కర్‌రెడ్డిని శుక్రవారం కార్పొరేటర్ పవన్‌కుమార్ కలిసి డివిజన్‌లో వున్న సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట పరిధిలో సిసి రోడ్లు, బాక్స్ డ్రైనేజ్, నాళాల సమస్యలు పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. కాలనీలలో అనేక రోడ్లు పాడైపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,నూతన రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సిఆర్ఎంపి కింద దాదాపు రూ. 20 కోట్ల అంచనా చేసి, పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని చీఫ్ ఇంజనీర్ భాస్కర్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు.

సేవాదల్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అల్వాలదివ్య

దివ్యకు నియామక పత్రం అందిస్తున్న జితేందర్

హయత్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: టీపీసీసీ సేవాదల్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా అల్వాల దివ్యను నియమిస్తూ సేవాదల్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు పార్టీకి ప్రజలకు సంధానకర్తలుగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దివ్య మాట్లాడుతూ... గత ఐదేళ్లుగా పార్టీలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో సేవాదల్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు డా.కేతిరెడ్డి శకుంతలరెడ్డి, జిల్లా అధ్యక్షులు రమాకాంత రావు, ప్రసన్న ,పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రజలు సహకరించాలి

సంక్రాంతి దొంగతనాల నివారణకు మైకుల ద్వారా ప్రచారం చేస్తున్న నేరేడ్మెట్ పోలీసులు....

నేరేడ్‌మెట్, జనవరి 10 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగకు దొంగతనాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నేరేడ్మెట్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగకు ప్రజలు తమ స్వస్థలాలకు వెళుతున్న నేపథ్యంలో వారిని అప్రమత్తం చేయడానికి నేరేడ్మెట్ పోలీసులు ఆటోల ద్వారా విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా కాలనీలో తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు. పండగకు ఊరెళ్లే వారు తమ విలువైన వస్తువుల్ని ఇళ్లలో భద్రపరచవద్దని, తమ ఇంటిపై ఒక కన్నేసి ఉంచేలా పక్కింటికి వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి తోడు మరిన్ని జాగ్రత్తలు వివరిస్తూ ఆటో అన్ని వీధుల్లో ప్రజల్ని అప్రమత్తం చేస్తుందని సీఐ సందీప్ కుమార్ తెలిపారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో పూజలు

ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయం, సౌభాగ్యపురంకాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ శ్రీవీరవెంకటసత్యనారాయణస్వామికి ఊర నరసింహగుప్తా, మాజీ చైర్మన్ వక్కలంక శ్రీనివాస్‌రావు ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్

హెచ్ఎంటీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కార్పొరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, వన్నాల దేవేందర్ రెడ్డి

బ్రాహ్మణవాడిలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

గ్రీన్‌పార్క్ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఇఓ లావణ్య

శ్రీ అండళ్ నిలయంలో స్వామివారు అమ్మవారిని పూలతో సుందరంగా అలంకరించిన దృశ్యం

ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొర్రూర్ లో స్వయంభుగా వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పూజలు

ఉప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



ఉప్పల్ శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి దంపతులు

శ్రీ సత్యదేవుడి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి, ఈవో విజయకుమారి తదితరులు

జిల్లెలగూడ శ్రీవారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీమన్నారాయణుడిని దర్శించుకున్న సబితా ఇంద్రారెడ్డి

మలక్ పేట పల్టన్ లోని శ్రీ హరిహర క్షేత్రంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

అధ్యాపకులతో సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

హయత్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల పట్ల అవగాహన పెంపొందించడం కోసం కళాశాలలో అన్ని పండుగలను నిర్వహిస్తున్నట్లు హయత్ నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేష్‌బాబు అన్నారు. సంక్రాంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు సాంప్రదాయ వస్త్రాలంకరణ, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ అంటేనే రైతులు, మహిళల పండుగ అన్నారు. పంటలు ఇంటికి రావడం, ముగ్గులతో వాకిళ్లు నిండిపోవడం సంక్రాంతి ప్రత్యేకత అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థులలో సృజనాత్మకత బహిర్గతం అవుతుందని, పోటీతత్వం పెరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొని నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల తెలుగు విభాగం అధిపతి డా.బకరం నరసింహ మాట్లాడుతూ... అక్షర క్షిపణి ప్రభాకర్ కళ్ల ముందు కదిలాడే ప్రపంచం నుంచి కవిత అనే వస్తువుని తీసుకుని తెలుగు జాతిని జాగృత పరిచాడని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.యాదగిరిరెడ్డి, డా.శారదాదేవి, డా.అపర్ణవతువ్వేది, ఫిజికల్ డైరెక్టర్ అనిత, డా.నాగేంద్ర, డా.రమాదేవి పాల్గొన్నారు

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నేరేడ్‌మెట్, జనవరి 10 ప్రభాతవార్త : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా... ఆయన అనుచరులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం మైనంపల్లి జన్మదిన సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ...ఒక నాయకుడి జన్మదిన పదిమందికి ఉపయోగకరంగా ఉండేటట్లు జరుపుకోవడాన్ని పలువురు ప్రజలు అభినందించారు అన్నారు. నీరు పేదలకు అనునిత్యం అందగా ఉండే మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని పిట్టల నాగరాజు భగవంతుడు ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు : కెఎల్ఆర్

పేదలతో మాట్లాడుతున్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి

సరూర్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: త్వరలో పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందిస్తుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి వెల్లడించారు. నియజకవర్గంలోని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మామిడిపల్లికి చెందిన పలువురు దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తుక్కుగూడలోని మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంఛార్జి కెఎల్ఆర్‌ను కలిసారు. ఈ సందర్భంగా వారు తమకు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూర యేలా చూడాలని కరారు. ఈ మేరకు స్పందించిన కెఎల్ఆర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని స్పష్టం చేశారు.

మాసబ్ చెరువును సందర్శించిన మాసబ్ చెరువు పరిరక్షణ సమితి

తుర్కయంజాల్ జనవరి 10,ప్రభాతవార్త : తుర్కయంజాల మున్సిపాలిటీ పరిధిలో గల మాసబ్ చెరువును బుధవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ మిగతా అధికారులు సందర్శించిన విషయం విధితమే. గత రెండు సంవత్సరాల క్రితం అనేకమైన వర్షపాతం వల్ల చెరువు పూర్తి గా నిండిన సమయంలో 205 సర్వే నెంబర్లు యజమానులు చెరువులో మట్టిని పోసి పూడ్చిన సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ చెందిన అనేక పార్టీల నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మాసబ్ చెరువు పరిరక్షణ సమితిగా ఏర్పడి దరిదాపు మూడు నెలలు రాత్రిబవళ్ళు ఉద్యమాలు చేసి చివరాఖరుకు హైకోర్టు ను ఆశ్రయించి అట్టి పనులు ఆపడం జరిగింది. మాసబ్ చెరువు పరిరక్షణ సమితి గత సంవత్సరం 2-09 -2024 నాడు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మధ్య మాసబ్ చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరియు సహచర అధికారులు మా కమిటీ సభ్యులకు ఎవరికీ కూడా సమాచారం ఇవ్వకుండా చెరువును సందర్శించడం జరిగింది. కమిషనర్ పట్ల మాకు పూర్తి విశ్వాసం ఉంది చెరువును కబ్జాదారుల నుండి రక్షిస్తారని ఇదే విషయమై ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే. మల్ రెడ్డి రంగారెడ్డి గారిని మరొక్కసారి హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని కలవడానికి మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ కోసికే ఐలయ్య, కొంతం యాదిరెడ్డి, రామావత్ కళ్యాణ్ నాయక్, బొక్క వంశీధర్ రెడ్డి, అరుణ్ కుమార్, గుత్త మహేందర్ రెడ్డి, రావుల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్య : మాజీ సైనికుడు సంతోష్‌రెడ్డి

సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి

నాచారం, జనవరి 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ సైనికులను గుర్తించి తగిన ప్రాముఖ్యత పెరుగుతుందని మాజీ సైనికుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ ఉద్యోగ సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మాజీ సైనికుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లతో పాటు ఎన్నికలో ఎన్నికైన వారిని ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డిలు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో మాజీ సైనికులకు ప్రాముఖ్యత లేదని, పట్టించుకోలేదని ఆరోపించారు. నేడు సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గా మాజీ సైనికుడు గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్, అ యేషా, తబూస్సం, అదనపు కార్యదర్శి భూక్యా, సం యుక్త కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నీరజ, వంశీధర్, యామిని, రాజేశ్వర్, కోశాధికారి కైలాసంలు పాల్గొన్నారు

ఆకట్టుకున్న చంపాపేట శ్రీ త్రివేణి ఎడ్యుఫెస్ట్ వైబ్స్

సైదాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: చంపాపేటలోని శ్రీ త్రివేణి ప్రీ ప్రైమరి పాఠశాలలో ఎడ్యుఫెస్ట్ వైబ్స్.. 2024ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఈ విధ్యా సంవత్సరంలో తాము పాఠశాలలో నేర్చుకున్న పాఠ్యాంశాలను కళ్లకు కట్టినట్లుగా మోడల్స్, డ్రామా, నృత్య ప్రదర్శనల రూపంలో ప్రదర్శిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ ప్రొఫెషన్ డెవలప్‌మెంట్ మేనేజర్ డాక్టర్ హేమ ఠాకూర్ హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ కె.గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శారద, టీచర్ మెంటర్ కళ్యాణ్ శర్మలు జ్యోతి ప్రజ్వలన చేశారు. న్యూ హారిజన్ బ్లాక్‌లో నిర్వహించిన ఈ ఎడ్యుఫెస్ట్ లో దాదాపు 199 పైగా ఎగ్జిబిట్స్‌ను చిన్నారులు ప్రదర్శించారు. అనంతరం విద్యాసంవత్సరంలోనప్రతిభను కనబర్చిన విధ్యార్థులకు ముఖ్య అథితి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు ఇవ్వండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 10 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తిని కలిసి విన్నవించారు. ఈ మేరకు శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలతో కలిసి ఆయన పలు సమస్యలను విన్నవించారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, శ్మశానవాటికల అభివృద్ధి, కమ్యూనిటిహాల్స్ కోసం పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సబితా రెడ్డి చేతుల మీదగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందుకుంటున్న లబ్ధిదారులు

సరూర్‌నగర్, జనవరి 10 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధించిన బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలు, ఆర్‌కెపురం, సరూర్‌నగర్ జిహెచ్ఎంసి డివిజన్లకు సంబంధించిన సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు శుక్రవారం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డు లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి చెక్కుల జారీలో ఇబ్బందులు కాకుండా చూడాలని ఆమె సూచించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో జాతీయ స్థాయికి ఎంపిక

విధ్యార్థి సిద్ధినాభయ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

సైదాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ఎస్‌వికెఎం పాఠశాలలో ఈ నెల 7వ తేది నుంచి 9వ తేది వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో రంగారెడ్డి జిల్లా విధ్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయినట్లు జిల్లా విధ్యాధికారి సుశీంద్ర రావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరావులు తెలిపారు. నాగార్జున టాలెంట్ స్కూల్ విధ్యార్థి వై.సిద్ధినాభయ్ అంధులకు ఉపయోగపడేలా తయారు చేసిన ప్రత్యేక పాదరక్షల ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికయినట్లు వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల విభాగంలో మహాభాష్యం స్కూల్ ఉపాధ్యాయుడు కె.ఎన్.చైతన్య జాతీయ స్థాయికి ఎంపికయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందుకున్నట్లు వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎంపికైన విధ్యార్థి సిద్ధినాభాయ్, ఉపాధ్యాయుడు చైతన్యకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థి వై.సిద్ధినాభయ్ గైడ్ టీచర్ వై.ఎల్.పి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో యువజన దినోత్సవ వేడుకలు

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో యువజన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపల్ డా.విజయ్‌కుమార్ తదితరులు

ఉప్పల్, జనవరి 10 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ అపారమైన విశ్వాసం, అనంతమైన ప్రయత్నం విజయానికి మార్గాలు అన్నారు. విదేయత, సంసిద్ధత, పనిమీద్ధ శద్ధ అత్యంత అవసరమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన సి.హెచ్.యమున, జి.కళ్యాణి,ట.నవ్యశ్రీలకు బహుమతులు అందజేశారు. యువజనోత్సవాలలో సేవలు అందించిన ఎంజెపి బిసి గురుకుల జూనియర్ కళాశాల పిడి పవన్‌ను కళాశాల అధ్యాపక సిబ్బంది సన్మానించారు. గాత్రిని, నందకిషోర్‌లు పాటలతో ఆకట్టుకున్నారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి పోటీలలో ఎం.హేమలత, రూత్ ఎంజేల్, బి.సంధ్య, సౌమ్య, కె.శ్రేయ,ఎం.హరిత విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, సమన్వయకర్త డా.ఎన్. రాజశ్రీ, ఎన్ఎస్ఎస్ పిఒ జె.విశ్వనాధకుమార్, డా.వి.శ్రీనివాసారావు, డా.ఆర్.చంద్రసాగర్, డా.ఎల్.చంద్రకళ, పి.వెంకటేశ్వర్లు, కె.శ్రీదేవి, మమత తదితరులు పాల్గొన్నారు.

రూ.15లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్, జనవరి 10 ప్రభాతవార్త : రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో రూ.15లక్షల వ్యయంతో ఎస్‌డిపి నిధులతో చేపట్టిన డ్రైనేజీ పనులను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు ప్రత్యేకంగా నిధులు తెచ్చి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల